క్లుప్తంగా

బీజేపీ పట్టణ అధ్యక్షుడిగా నాగిరెడ్డి

నల్లగొండ టూటౌన్ : బీజేపీ నల్లగొండ పట్టణ అధ్యక్షుడిగా కంకణాల నాగిరెడ్డిని నియమిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. నాగిరెడ్డి బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శిగా, నల్లగొండ అసెంబ్లీ కన్వీనర్‌గా, వివిధ హోదాల్లో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేశారని తెలిపారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా కందాల సమరంరెడ్డి

శాలిగౌరారం : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా మండలంలోని ఆకారం గ్రామానికి చెందిన కందాల సమరంరెడ్డి నియమితులయ్యారు. డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ బుధవారం నల్లగొండలో సమరంరెడ్డికి నియామక పత్రంఅందజేశారు. సమరంరెడ్డి ప్రస్తుతం ఆకారం సర్పంచ్‌గా ఉన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా పనిచేసిన బండ మీదిగూడెం గ్రామానికి చెందిన అన్నెబోయిన సుధాకర్ డీసీసీ ఉపాధ్యక్షుడిగా నియమితులయ్యారు. అదేవిధంగా గురుజాల గ్రామానికి చెందిన గూని వెంకటయ్య డీసీసీ కార్యదర్శిగా నియమితులయ్యారు.

ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా శశి

మునుగోడు : ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన తీగల శశిని నియమిస్తూ ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ బుధవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శశి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్ల నియామకం

శాలిగౌరారం : మండలంలోని పది గ్రామాలకు రైతుబంధు సమితి గ్రామ కోఆర్డినేటర్లను నియమిస్తున్నట్లు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ బుధవారం ప్రకటనలో తెలిపారు. కల్లెపల్లి చంద్రయ్య(ఉప్పలంచ), లోకాని వెంకన్న(ఆకారం), వాక సత్యనారాయణ(మాధారంకలాన్), కొప్పు సైదులు(అడ్లూరు), తీర్వారి రాజు(తక్కెళ్ళపహాడ్), కోతి యల్లయ్య(వద్దిపాముల), కడారి మల్లయ్య(భైరవునిబండ), గోదల వెంకట్‌రెడ్డి(శాలిగౌరారం), అక్కెనపల్లి శ్రీరాములు(ఇటుకులపహాడ్), వడ్లకొండ సైదులు(చిత్తలూరు) నియమితులయ్యారు.

డీఎస్పీ నాయకుల నిరసన

మర్రిగూడ : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకిస్తూ డీఎస్పీ(ధర్మసమాజ్ పార్టీ) నాయకులు బుధవారం మండల కేంద్రంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్‌వై.గిరి, సాయిమహారాజ్, లక్ష్మణ్, భిక్షం, గిరి, సీపీఎం మండల కార్యదర్శి యాదయ్య, వెంకటయ్య, సుమన్, శివ, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

కూలి పెంచాలి

కేతేపల్లి : పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా వ్యవసాయ కార్మికుల కూలి రేట్లు పెంచాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతమళ్ల లూర్దుమారయ్య ఆధ్వర్యంలో బుధవారం కేతేపల్లి తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. అనంతరం తహసీల్దారు మధుసూదన్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి చౌగోని నాగయ్య, అవ్వారి కిరణ్‌కుమార్, బాలరాజు, చౌడయ్య, అంజయ్య పాల్గొన్నారు.

మూసీకి కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

కేతేపల్లి: ఎగువ ప్రాంతాల నుంచి మూసీ ప్రాజెక్టుకు బుధవారం 941 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చింది. దీంతో 645 అడుగుల గరిష్ట నీటిమట్టం గల మూసీ రిజర్వాయర్‌లో ప్రస్తుతం నీటిమట్టం 644.20 అడుగుల వద్ద ఉంది. అధికారులు బుధవారం ప్రాజెక్టు ఒక క్రస్టు గేటును ఒక అడుగు పైకెత్తి 658 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. కుడి, ఎడమ ప్రధాన కాల్వల ద్వారా ఆయకట్టు భూములకు 511 క్యూసెక్కుల నీటిని వదిలారు. మొత్తం ప్రాజెక్టు నుంచి 1,250 క్యూసెక్కుల నీరు దిగువకు వెళ్తోంది. రిర్వాయర్‌లో పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 4.46 టీఎంసీలు కాగా ప్రస్తుతం 4.25 టీఎంసీల నీరు నిల్వ ఉందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

పెండ్యాల సరితకు డాక్టరేట్

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణానికి చెందిన పెండ్యాల సరిత ఎంజీయూ నుంచి డాక్టరేట్ పొందారు. ఎంజీ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కె.మాధురి పర్యవేక్షణలో ఐసోలేషన్, కారెక్టరైజేషన్ అండ్ ప్రొడక్షన్ ఆఫ్ మైక్రోబికయల్ బయో సర్ఫాక్టెంట్స్ ఫర్ ప్లాంట్ గ్రోత్ అండ్ బయో కంట్రోల్ అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించారు. మొక్కలకు వ్యాధిని కలిగించే సూక్ష్మ జీవుల వల్ల పెరుగుదల ఏవిధంగా అరికట్టాలనే పరిశోధనలు చేసినందుకు సరిత డాక్టరేట్ పొందారు.


డాక్టరేట్ అందుకుంటున్న సరిత

కనులపండువగా గణేశ్ శోభాయాత్ర

జిల్లా వ్యాప్తంగా గణేశ్ నిమజ్జన శోభాయాత్రను బుధవారం కనులపండువగా నిర్వహించారు. వినాయకుడి విగ్రహాలను స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. గణేశ్ శోభాయాత్రలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉత్సవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


నల్లగొండ : మొదటి విగ్రహం వద్ద పూజలో పాల్గొన్న కలెక్టర్ ఎస్పీ, తదితరులు


రామాలయంలో ఏర్పాటు చేసిన భారీ విగ్రహం వద్ద లడ్డూ వేలం పాట పాడి తీసుకెళ్తున్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి


నల్లగొండ : రామచంద్ర అపార్ట్‌మెంట్ భక్తులు..


నల్లగొండ : శ్రీనగర్ కాలనీలో ..


నల్లగొండ : రాకెట్స్ కాలనీ రోడ్‌లో..


నల్లగొండ : ఆర్టీసీ కాలనీ రోడ్‌లో..


నల్లగొండ : శోభాయాత్రలో నృత్యం చేస్తున్న సంకల్ప స్కూల్ విద్యార్థులు


నల్లగొండ పట్టణంలోని ప్రకాశం బజార్‌లో శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు


నల్లగొండ పట్టణంలోని నేతాజీ నగర్ మానస రెసిడెన్సీలో..


నల్లగొండ పట్టణంలోని కంచర్ల టవర్స్ అపార్ట్‌మెంట్‌లో..


కేతేపల్లి : కోలాటం వేస్తున్న మహిళలు


నకిరేకల్ : కోలాటం వేస్తున్న మహిళలు


కట్టంగూర్‌లో కోలాటం వేస్తున్న మహిళలు


నల్లగొండ టూటౌన్ : శాంతినగర్‌లో..


నల్లగొండ పట్టణంలోని మానస విహార్‌లో..


వల్లభరావు చెరువు వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ


నల్లగొండ : సాక్షి యూనిట్ కార్యాలయంలో..

రూ.2,00,016 పలికిన వినాయకుడి లడ్డూ

శాలిగౌరారం : మండలంలోని వల్లాల గ్రామ పంచాయతీ పరిధిలోని అడివిబావి గూడెంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద బుధవారం నిర్వహించిన వేలంలో లడ్డూ రూ.2,00,016 ధర పలికింది. ఈ లడ్డూను గ్రామానికి చెందిన కొల్లు మల్లారెడ్డి కైవసం చేసుకున్నారు. అదేవిధంగా కలశం, కలశంలోని బియ్యంను కూడా మల్లారెడ్డి రూ.40,016కు వేలంలో దక్కించుకున్నారు

కట్టంగూర్ : మండల కేంద్రంలోని రాంనగర్‌లో వినాయకుడి వద్ద నిర్వహించిన వేలం పాటలో లడ్డును యర్కల నర్సింహ–అలివేలు దంపతులు రూ.లక్షా 27,116లకు దక్కించుకున్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్‌లో మేకల శివ రూ.50,116 లకు పాటపాడి లడ్డూ దక్కించున్నాడు. .

మర్రిగూడ : మండలంలోని వట్టిపల్లి, రాంరెడ్డిపల్లి గ్రామాల్లో గణనాథుడి నిమజ్జనాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. రాంరెడ్డిపల్లిలోని శ్రీ సిద్ధివినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుడి వద్ద నిర్వహించిన వేలం పాటలో కలశంను సిలివేరు లక్ష్మయ్య రూ.40,016కు, లడ్డును అయితగోని రాజు రూ.42,016కు దక్కించుకున్నారు.

ఐటీ కంపెనీల ప్రతినిధులతో ఎమ్మెల్యే జూమ్ మీటింగ్

నల్లగొండ : మంత్రి కేటీఆర్ అక్టోబర్ 2న నల్లగొండలో ఐటీ హబ్ ప్రారంభిస్తుండడంతో పలు ఐటీ కంపెనీల యాజమాన్యంతో బుధవారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి జూమ్ మీటింగ్ నిర్వహించారు. గత నెలలో నిర్వహించిన జాబ్ మేళా సందర్భంగా హాజరైన వివిధ కంపెనీల యాజమాన్యాలతో మాట్లాడారు. తమ కంపెనీలను నల్లగొండలో ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ జూమ్ మీటింగ్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఐటీ శాఖ ప్రతినిధి విజయ రంగీన్, టాస్క్ డైరెక్టర్ ప్రదీప్ రెడ్డి, పలు ఐటీ కంపెనీల యాజమానులు పాల్గొన్నారు.

ఎంపీ పరామర్శ

నల్లగొండ : మున్సిపాలిటీ పరిధిలోని పానగల్ ఉదయ సముద్రం వద్ద వాకింగ్ చేస్తుండగా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దంపతులు ఓర్సు విష్ణుమూర్తి– స్వప్న కుటుంబాన్ని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి బుధవారం పరామర్శించారు. చిన్నారుల చదువుకు అండగా ఉంటానని ఎంపీ కోమటిరెడ్డి హామీ ఇచ్చారు. ఆయన వెంట నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, ఆలకుంట్ల నాగరాజు తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట

నకిరేకల్ : గ్రామాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ పెద్ద పీట వేశారని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. నకిరేకల్ మండలం చందుపట్ల నుంచి కేతేపల్లి మండలం బండపాలెం వరకు రూ.1.70 కోట్ల నిధులు, నకిరేకల్ మండలం నోముల నుంచి కేతేపల్లి మండలం గుడివాడ వరకు రూ.64 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ గడిచిన నాలుగున్నరేళ్లలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం 90 శాతం మేర పూర్తి చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, నకిరేకల్, కేతేపల్లి జెడ్పీటీసీలు మాద ధనలక్ష్మి, స్వర్ణలత, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, గుడివాడ సర్పంచ్ కట్ల శ్రవణ్, చందుపట్ల ఎంపీటీసీ ఇమడపాక లక్ష్మీ, వెంకన్న, ఎంపీడీఓ అండాలు, పీఆర్‌ఏఈ సంపత్, నకిరేకల్, కేతేపల్లి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, మారం వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చల్లా కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

కట్టంగూర్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని చెర్వు అన్నారం గ్రామంలో రూ.35 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఎస్సీ, బీసీ కమ్యూనిటీ హాళ్లు, డ్రెయినేజీలకు, గార్లబాయిగూడెంలో రూ.40 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనం, డ్రెయినేజీ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. అయిటిపాములలో రూ.101 కోట్లతో నిర్మించే లిఫ్ట్ పనులకు ఈ నెల 29న ఆర్థిక వైద్యారోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు శంకుస్థాపన చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జిల్లా


నకిరేకల్ : చందుపట్ల–బండపాలెం బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

ముత్తిలింగయ్య, జెడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరు ఏడుకొండలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు నంద్యాల చైతన్యనర్సిరెడ్డి, బోడ సరితయాదగిరి, ఉప సర్పంచ్‌లు ఆవుల సైదులు, సునితరాంబాబు, గుండగోని రాములు, ఎడ్ల చినరాములు, ఎంపీడీఓ సునిత, ఎంపీఓ అథర్ ఫర్వేజ్, పీఆర్ ఏఈ జలీల్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం అందించాలి

నార్కట్‌పల్లి : గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో ప్రతి సబ్ సెంటర్ పరిధిలో సొంత భవనాలను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. బుధవారం మండలంలోని ఏపీ లింగోటం గ్రామంలో రూ.20 లక్షల నిధులతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ భవనానికి జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, సర్పంచ్ నూకల శంకర్, ఎంపీటీసీ బొక్క కనకమ్మ భూపాల్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సొంతగూటికి చేరుకున్న వల్లాల సర్పంచ్


కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎంపీ కోమటిరెడ్డి

శాలిగౌరారం : మండలంలోని వల్లాల సర్పంచ్ షేక్ ఇంతియాజ్ బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో బుధవారం నార్కట్‌పల్లిలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకుడిగా ఉన్న ఇంతియాజ్ ఏప్రిల్ 2న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఆరునెలలు బీఆర్‌ఎస్‌లో పనిచేసి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కేతేపల్లి : మండలంలోని బొప్పారం గ్రామానికి చెందిన దొనకొండ సంధ్య–విష్ణు దంపతులకు ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. అప్పుల బాధతో విష్ణు ఏడాది క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో సంధ్య మృతి చెందింది. తల్లిదండ్రులిద్దరూ మృతి చెందడంతో అనాథలైన ముగ్గురు చిన్నారులు బొప్పారం గ్రామంలో అమ్మమ్మ సంరక్షణలో ఉన్నారు. నిరుపేద అయిన సంధ్య కుటుంబానికి అండగా నిలవాలని ఆమెతోపాటు 2006 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన స్నేహితులు నిశ్చయించారు. వారు సేకరించిన రూ.50వేలు, రెండు నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులను బుధవారం అందజేశారు.

శాలిగౌరారం : రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై నల్లగొండలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న శాలిగౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని పావురాలగూడెంకు చెందిన కడారి సందీప్ కుటుంబానికి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి బాసటగా నిలిచారు. ఎంపీ పంపిన లక్ష రూపాయల నగదును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ నాయకులు అందజేశారు.

కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి

నల్లగొండ : కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని బుధవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి జెడ్పీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎస్.ప్రేమ్‌కరణ్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ జి.కాంతమ్మ, కె.తిరుపతయ్య, ఎండీ ముజుబుద్దీన్, నాగయ్య, సత్యనారాయణ రెడ్డి, కొప్పు రాంబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

చిట్యాల : ప్రత్యేక తెలంగాణ తొలి దశ ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని చిట్యాలలో బుధవారం భక్త మార్కెండేయ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిలుకూరి ప్రసాద్, గంజి వెంకటేశం, సూరేపల్లి రాములు, తడక మురళి, ఇనుగంటి కృష్ణయ్య, రాపోలు లక్ష్మయ్య, మిరియాల హరికృష్ణ, మిరియాల ఆంజనేయులు, గంజి యాదగిరి, గంజి అంజయ్య పాల్గొన్నారు.

కట్టంగూర్ : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి ఎంపీపీ జిల్లా ముత్తిలింగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. జెడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, పోగుల నర్సింహ, ఎంపీడీఓ సునిత, ఎంపీఓ అథర్‌ఫర్వేజ్, సూపరింటెండెంట్ చలపతి పాల్గొన్నారు.

చండూరు : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కొండా లక్ష్మణ్


నల్లగొండ : కొండా లక్ష్మణ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్మన్ నరేందర్‌రెడ్డి

చిత్రపటానికి జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం పూలమాల వేసి నివాళులర్పించారు. సూపరింటెండెంట్ మనోహర్, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మునుగోడు : కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల్లో పద్మశాలీ సంఘం నాయకులు కొండా లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ కర్నాటి స్వామి, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్. భాస్కర్ గౌడ్, కోఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీక్, సూపరింటెండెంట్ విజయభాస్కర్, ఎంపీఓ సుమలత, ఏపీఓ శ్రీనయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని మండల కేంద్రంలోని ఎంపీడీఓ, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, నెమ్మాని, బి.వెల్లంల గ్రామాల్లో ఘనంగా జరుపుకున్నారు. బాపూజీ చిత్రపటానికి ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, గ్రామ పంచాయతీలో సర్పంచ్ దూదిమెట్ల


చిట్యాల : చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

స్రవంతి వెంకటేశ్వర్లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఎంపీడీఓ యాదగిరి, ఏపీఓ యాదగిరి, సూపరింటెండెంట్ ప్రదీప్‌కుమార్, గర్దాసు వెంకటేశ్వర్లు, కేశవులు, పరమేష్, దశరథ, కృష్ణమూర్తి , శ్రీరంగం, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : తాటికల్ గ్రామంలో కాంగ్రెస్ నేత దైద రవీందర్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గార్లపాటి రవీందర్‌రెడ్డి, కారంగి ఆంజనేయులు, నూక సుధాకర్, మల్లయ్య, రాజు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మున్సిపాలిటీ కార్యాలయం, పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ జయంతిని జరుపుకున్నారు. మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు, యల్లపురెడ్డి సైదిరెడ్డి, దుస్స సత్యనారాయణ, సదానందం పాల్గొన్నారు.

మర్రిగూడ :ఎంపీడీఓ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ జయంతిని నిర్వహించారు. ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావు, ఏఈ యశ్వంత్ సిబ్బంది పాల్గొన్నారు.


అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలి


నకిరేకల్ : భిక్షాటన చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

నకిరేకల్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్‌వాడీ సిబ్బంది నకిరేకల్‌లో బుధవారం భిక్షాటన చేసి నిరసన తెలిపారు. సీఐటీయూ నేత వంటెపాక వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీల సంఘం జిల్లా అధ్యక్షురాలు పాడిచెట్టి నాగమణి, లతీఫా, సుజాత, సుభాషిని, అరుణ, శోభ, చంద్రమ్మ, వెంకటమ్మ, లక్ష్మి, అండాలు, సైదమ్మ, జ్యోతి, కమల తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడికి వినతిపత్రం అందజేత

నార్కట్‌పల్లి : అంగన్‌వాడీ సిబ్బంది మండల కేంద్రంలో చేస్తున్న సమ్మె బుధవారం 17వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినాయకుడి విగ్రహానికి అంగన్‌వాడీ సిబ్బంది వినతి పత్రం అందజేశారు.


నార్కట్‌పల్లి : వినాయకుడి విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

సీఐటీయూ జిల్లా కార్యదర్శి చింతపల్లి బయన్న, సింగారపు లక్ష్మి, ప్రజ్ఞాపురం ఉమామహేశ్వరి, వేముల లక్ష్మి, దేవేంద్ర, చింత సైదమ్మ, వంటల సునిత, నూనె యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : అంగన్‌వాడీ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, ధర్మసమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నక్క గిరి ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బందికి బుధవారం వారు మద్దతు తెలిపి మాట్లాడారు. ఉప్పునూతన వెంకటయ్య, ఊరిపక్క సాయికుమార్, గిరి, లక్ష్మణ్, అంగన్‌వాడీలు శోభ, రజిత, శోభారాణి, సువర్ణ, జయశ్రీ, ఉమాదేవి, మంగమ్మ, లక్ష్మి, యాదమ్మ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్రీడా పోటీలకు విద్యార్థుల ఎంపిక

చిట్యాల : పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన పలువురు విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు ఆ పాఠశాల డైరెక్టర్ కె.శ్రీధర్, హెచ్ఎం బి.యాదగిరిగౌడ్, పీఈటీ ఎం.హుస్సేన్‌లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ అండర్–17 విభాగంలో మూడ సాయికృష్ణ, మణిదీప్, మణికంఠ, విఘ్నేష్, శివ, అండర్–14 విభాగంలో మణిదీప్, రాంచరణ్, అఖిల్, అక్షయ్‌లు ఎంపికయ్యారు. బాలికల విభాగంలో మాఫీ, స్నిగ్ధ, భార్గవిలు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 29, 30వ తేదీల్లో నల్లగొండలో జరిగే జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు.


జిల్లా స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన చిట్యాల కేటీఎస్ విద్యార్థులు